

'సౌత్'లో వైసీపీకి ఎదురుగాలి

ఎన్నికల ముంగిట నియోజకవర్గంలో అయోమయ పరిస్థితి

- ఇప్పటికే ఇద్దరు కార్పొరేటర్లు పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరిక

- 5లో

రైల్వే జోన్‌పై రాజకీయం!



జోనల్ కార్యాలయాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం వారం రోజుల్లో భూములు అప్పగిస్తే మరుసటి రోజే శంకుస్థాపన చేస్తామన్న రైల్వే మంత్రి

- ముడసర్లోవలో 52 ఎకరాలు తీసుకోవచ్చునంటూ డీఆర్ఎంకు జీవీఎంసీ మునిసిపల్ కమిషనర్ లేఖ
- అందులో 20 ఎకరాలు నీటి వనరులు ఉన్నాయంటూ ప్రస్తావన
- లేఖ రాసినంత మాత్రాన భూములు అప్పగించినట్టు కాదంటున్న రైల్వే అధికారులు
- అందులో ఆక్రమణలు కూడా తొలగించలేదని ఆక్షేపణ
- ...ఇటువంటి తరుణంలో ఫిబ్రవరిలో శంకుస్థాపన అంటూ అనకాపల్లి ఎంపీ ప్రకటన
- ఎన్నికల ముందు శంకుస్థాపనకు బీజేపీ నేతల పట్టు


ముడసర్లోవలో రైల్వే జోన్‌కు ఇవ్వడానికి జీవీఎంసీ అధికారులు ప్రతిపాదించిన భూములు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలతో రాజకీయ నాయకులు ఆటలాడుకుంటున్నారు. విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని మూడు దశాబ్దాలుగా ప్రజా పోరాటం చేస్తుంటే...ప్రధాని నరేంద్రమోదీ గత ఎన్నికల ముందు 2019లో 'దక్షిణ కోస్తా రైల్వే జోన్' ఏర్పాటుకు హామీ ఇచ్చారు. అప్పటి నుంచీ ఆయనే ప్రధానిగా ఉన్నా ఆ హామీ కార్యరూపం దాల్చలేదు. మళ్లీ ఇప్పుడు ఎన్నికల సమీపించడంతో దానిపై రాజకీయ నాయకులు తలో మాట చెబుతున్నారు.

కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్ గత నెల (డిసెంబరు) 10వ తేదీన విశాఖపట్నం వచ్చినప్పుడు జోన్ గురించి ప్రశ్నిస్తే... కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన భూములు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వమే జాప్యం చేస్తున్నదని ఆరోపించారు. భూములు వారం రోజుల్లో అప్పగిస్తే ఆ మరుసటిరోజే తాను భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తానని ప్రకటించారు. ఇక్కడే మరో ముడి పడింది. రైల్వేకు భూములు అప్పగించాల్సిన బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్‌కు, జీవీఎంసీకి అప్పగించింది. ఆ రోజున కలెక్టర్ మల్లికార్జున, కమిషనర్ సాయికాంత్‌వర్మ వారం రోజుల్లో ముడసర్లోవ భూములను అప్పగిస్తామని రైల్వే మంత్రికే హామీ ఇచ్చారు. ఇదంతా విశాఖ బీజేపీ నాయకుల సమక్షంలో జరిగింది. ఇచ్చిన హామీ నిలుపుకున్నామని చెప్పడానికి జీవీఎంసీ అధికారులు 'ముడసర్లోవలో 52 ఎకరాల భూములు సిద్ధంగా ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకోవచ్చు' అంటూ డీఆర్ఎంకు ఓ లేఖ రాశారు. 'ఆ భూముల్లో 20 ఎకరాల్లో నీటి వనరులు ఉన్నాయి.' అంటూ ఇంకో వాక్యం జత చేశారు. దీంతో తమ బాధ్యత తీరిపోయినట్టుగా, భూములు అప్పగించినట్టుగా అధికార యంత్రాంగం వ్యవహరిస్తోంది.

రైల్వే వర్గాలు ఏమంటున్నాయంటే...?

ముడసర్లోవ భూముల్లో ఆక్రమణదారులు ఉన్నారని, వారిని అక్కడి నుంచి పంపించి ఆ భూములు అప్పగించాలని తాము కోరితే...ఆ విషయం ప్రస్తావించకుండా వాటిని స్వాధీనం చేసుకోవాలని లేఖ రాయడం ఆశ్చర్యంగా ఉందని రైల్వే వర్గాలు ... మిగతా 6వ పేజీలో

మహిళా ఓటర్లే కీలకం

జిల్లాలో పురుషులకన్నా 33,457 మంది అధికం

- అన్ని నియోజకవర్గాల్లో మగువలదే పైచేయి
- గత ఎన్నికలతో పోలిస్తే 16,329 మంది పెరుగుదల
- నర్సీపట్నం మినహా మిగిలిన అన్నిచోట్లా 'ప్లస్'!
- గెలుపు కోసం మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు పార్టీలు ప్రయత్నాలు



నియోజకవర్గాల వారీగా 2024, 2019లో మహిళా ఓటర్ల వివరాలు

నియోజకవర్గం	2024లో..	2019లో..	పెరిగిన/ తగ్గిన ఓటర్లు
అనకాపల్లి	1,09,148	1,04,839	+4,309
చోడవరం	1,10,561	1,07,816	+2,745
మాడుగుల	95,921	94,728	+1,193
ఎలమంచిలి	1,04,724	1,00,605	+4,119
పాయకరావుపేట	1,25,595	1,21,346	+ 4,249
నర్సీపట్నం	1,07,556	1,07,842	-286
మొత్తం	6,53,505	6,37,176	+16,329

అనకాపల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి):

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహిళల ఓట్లు కీలకం కానున్నాయి. ఎన్నికల సంఘం సోమవారం ప్రకటించిన తుది ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలోని అన్ని (ఆరు) అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల ఓటర్ల జాబితాలతో పోలిస్తే నర్సీపట్నం మినహా మిగిలిన ఐదు చోట్ల మహిళా ఓటర్లు పెరిగారు. అన్ని నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లు ఎక్కువ ఉండడంతోపాటు గత ఎన్నికలతో పోలిస్తే పెరగడంతో వచ్చే ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపోటములు నిర్ణయించేది మహిళా ఓటర్లేనని రాజకీయ పార్టీల నాయకులు అభిప్రాయపడుతున్నారు. మహిళా ఓటర్లను ఆకట్టుకుంటే గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉంటాయని భావిస్తున్నారు. ఎన్నికల అధికారులు ప్రకటించిన తుది ఓటర్ల జాబితాల ప్రకారం జిల్లాలో మొత్తం 12,73,591 మంది ఓటర్లు ఉండగా వీరిలో మహిళలు 6,53,505 మంది, పురుషులు 6,20,048 మంది ఉన్నారు. దీంతో పురుషులకన్నా మహిళా ఓటర్లు 33,457 మంది అధికంగా వున్నారు.

గత ఎన్నికల కంటే 16,329 మంది ఓటర్లు పెరుగుదల

గత సార్వత్రిక ఎన్నికల్లో అనకాపల్లి, నర్సీపట్నం, చోడవరం, మాడుగుల, ఎలమంచిలి, పాయకరావుపేట నియోజకవర్గాల పరిధిలో మహిళా ఓటర్లు 6,37,176 మంది ఉండగా తాజాగా ప్రకటించిన తుది ఓటర్ల జాబితాల్లో 6,53,505 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఐదు నియోజకవర్గాల్లో గత ఎన్నికల కంటే మహిళా ఓటర్లు పెరగ్గా, నర్సీపట్నంలో మాత్రం స్వల్పంగా తగ్గారు. మొత్తం మీద చూసుకుంటే 16,329 మంది మహిళా ఓటర్లు పెరిగారు.

నేడు పీసీసీ అధ్యక్షురాలు షర్మిల రాక

- అనకాపల్లి, అల్లూరి జిల్లాల నేతలతో సమావేశం



అనకాపల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి):

ప్రదేశ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బుధవారం జిల్లాకు రానున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు విశాఖపట్నం నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి మూడు గంటలకు అనకాపల్లి చేరుకుంటారు. అనంతరం రింగ్‌రోడ్డులోని ఒక ప్రైవేటు కన్వెన్షన్ హాలులో అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన పార్టీ నాయకులతో సమావేశమవుతారు. సుమారు రెండు గంటలపాటు పార్టీ శ్రేణులతో మాట్లాడతారు. అనంతరం గాజువాక బయలుదేరి వెళతారు. పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి అనకాపల్లి జిల్లాకు వస్తున్న షర్మిలకు ఘనస్వాగతం పలకడానికి స్థానిక నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

డ్వాక్రా సంఘాలకు రూ.273.56 కోట్లు 'ఆసరా'


నమూనా చెక్కును విడుదల చేస్తున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి -వార్త 5వ పేజీలో

అనకాపల్లిలో 17 కూడళ్లలో సీసీ కెమెరాలు

- ప్రారంభించిన ఎంపీ సత్యవతి

-వార్త 5వ పేజీలో

హామీల అమలులో సీఎం విఫలం

మద్య నిషేధంపై మాట తప్పిన జగన్‌రెడ్డి

- రైతు భరోసా సాయంలో అన్నదాతలకు మోసం
- మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ధ్వజం
- అమ్మపేట సర్పంచ్‌సహా పలువురు టీడీపీలో చేరిక


అమ్మపేట సర్పంచ్ దేముడునాయుడుకు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

గొలుగొండ, జనవరి 23:

గత ఎన్నికల సమయంలో అప్పటి ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలనున అధికారంలోకి వచ్చిన తరువాత తుంగలో తొక్కారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. మండలంలోని అమ్మపేట గ్రామంలో మంగళవారం వైసీపీకి చెందిన సర్పంచ్ నిద్ర దేముడునాయుడుతోపాటు పలువురు నాయకులు, సుమారు 60 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి అయ్యన్నపాత్రుడు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మద్య నిషేధాన్ని అమలు చేస్తానని గత ఎన్నికల్లో జగన్‌రెడ్డి హామీ ఇచ్చారని, కానీ ఐదేళ్లు కావస్తున్నప్పటికీ ఇంతవరకు అమలు చేయలేదన్నారు. పైగా మద్యం అమ్మకాలపై వచ్చే ఆదాయాన్ని చూపి బ్యాంకుల నుంచి లక్ష కోట్ల రూపాయలు అప్పులు తెచ్చిన ఘనత సీఎం జగన్‌రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేసిన తరువాతే ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని ఐదేళ్ల క్రితం ఎన్నికల సమయంలో జగన్‌రెడ్డి హామీ ఇచ్చారని, మద్య నిషేధాన్ని అమలు చేయకుండా వచ్చే ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతావని అయ్యన్న ప్రశ్నించారు. కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పించన్లు మంజూరు చేస్తామన్న ముఖ్యమంత్రి.. రాష్ట్రంలో నాలుగు లక్షల 80 వేల పించన్లు తొగించారని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రైతు భరోసా పథకం కింద ప్రతి రైతుకు ఏటా రూ.12,500 చొప్పున ఇస్తానని చెప్పిన జగన్‌రెడ్డి, రూ.7,500 మాత్రమే ఇస్తూ రైతులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో కొత్తగా ఒక ఇరిగేషన్ ప్రాజెక్టు కూడా నిర్మించలేదని, టీడీపీ హయాంలో చేపట్టిన ప్రాజెక్టులను కూడా పూర్తిచేయలేదని ఆయన ఆరోపించారు. సాగునీటి ప్రాజెక్టులు, చెక్‌డ్యామ్‌ల మరమ్మతులకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు.

టీడీపీలో చేరిన అమ్మపేట సర్పంచ్ నిద్ర దేముడునాయుడు మాట్లాడుతూ, వైసీపీ పాలనలో గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, సర్పంచులకు కనీస గౌరవం ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్న ఉద్దేశంతో పార్టీలో చేరానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు చిటికెల తాకరవేణుగోపాల్, టీడీపీ మండల అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, తెలుగుయువత మండల అధ్యక్షుడు కర్రి నాయుడు, సర్పంచులు ఎ.గోపి, కొల్లి రాంబాబు, కొల్లి సత్యనారాయణ, నాయకులు సుర్ల బాబ్జీ, కె.రవివర్మ, గొర్లి సత్తిబాబు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆమోదించిన డిమాండ్లకు తక్షణమే జీవోలు విడుదల చేయాలి

లేదంటే అంగన్‌వాడీలు మళ్లీ ఉద్యమిస్తారు

సీపీఎం జిల్లా కార్యదర్శి లోకనాథం హెచ్చరిక


అంగన్‌వాడీలను ఉద్దేశించి మాట్లాడుతున్న లోకనాథం

రావికమతం, జనవరి 23:

అంగన్‌వాడీల సమ్మె విరమణ విషయంలో ప్రభుత్వం అంగీకరించిన డిమాండ్లకు సంబంధించిన జీవోలను తక్షణమే విడుదల చేయాలని, లేని పక్షంలో అంగన్‌వాడీలు ఉద్యమానికి సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం పిలుపునిచ్చారు. రావికమతంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన అంగన్‌వాడీల విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ, ఐదేళ్ల క్రితం ఎన్నికల సమయంలో అప్పటి ప్రతిపక్ష నేతగా వున్న జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తరువాత నెరవేర్చకుండా అంగన్‌వాడీలను మోసగించారని ఆరోపించారు. హామీలను అమలు ... మిగతా 6వ పేజీలో

కుల గణనకు సర్వర్ బ్రేకులు

సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు అవస్థలు

- రోజుకు 10 ఇళ్లు కూడా గణన చేయలేని పరిస్థితి
- ఈ నెల 19న సర్వే ప్రారంభం
- 10 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశాలు


నర్సీపట్నంలో కుల గణన సర్వే చేస్తున్న సచివాలయం సిబ్బంది


రోలుగుంట మండలం కొమరవోలులో కులగణన సర్వే చేస్తున్న వలంటీర్లు

నర్సీపట్నం, జనవరి 23:

సర్వర్ సమస్య కారణంగా కుల గణన నత్తనడకన సాగుతోంది. రోజుకు పది కుటుంబాల సమాచారాన్ని కూడా అప్‌లోడ్ చేయలేకపోతున్నారు. దీంతో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు అవస్థలు పడుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 19 నుంచి కుల గణన ప్రక్రియ చేపట్టిన విషయం తెలిసిందే. సచివాయ సిబ్బంది, గ్రామ/వార్డు వలంటీర్లు ఈ సర్వేలో పాల్గొంటున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి, సమగ్ర వివరాలు సేకరించి ప్రభుత్వం ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. సెల్ ఫోన్‌లో సైట్ ఓపెన్ చేసి వివరాలు నమోదుకు ముందు, ఆ తర్వాత సచివాలయం ఉద్యోగి, వలంటీరు, ఇంటి యజమాని రెండేసిసార్లు వేలి ముద్రలు నమోదు చేయాలి. కానీ సర్వర్ మొరాయిస్తుండడంతో తీవ్ర జాప్యం జరుగుతున్నది. సిగ్నల్స్ సమస్యతో డివైజ్ వేలిముద్రలు తీసుకోవడం లేదు. గంటల తరబడి ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఫలితం ఉండడం లేదు. ఉదయం 6 గంటలకు మొదలు పెట్టి రాత్రి 8 గంటల వరకు పట్టుమని 10 కుటుంబాల వివరాలు కూడా అప్‌లోడ్ చేయలేకపోతున్నామని వాపోతున్నారు. ఒక్కొక్క ఇంటి వద్ద గంటకుపైగా సమయం పడుతున్నది. ఈ నెల 19వ తేదీన మొదలు పెట్టి పది రోజుల్లో.. అంటే 28వ తేదీలోగా కులగణన పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇప్పటికే సగం రోజులు గడిచిపోయాయి. నర్సీపట్నం డివిజన్‌లో ఇంతవరకు 35 శాతం కుటుంబాలకు సంబంధించి కుల గణన పూర్తయిందని ఆర్డీవో జయరాం చెప్పారు.

రోలుగుంట మండలంలోనూ ఇదే తీరు!

రోలుగుంట, జనవరి 23: కులాల గణన సర్వే సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లకు తలనొప్పిగా మారింది. మండలంలో నాలుగు రోజుల క్రితం ఇంటింటా కులగణన సర్వే చేపట్టారు. ప్రభుత్వం ఇచ్చిన యాప్ ద్వారా 14 అంశాలకు సంబంధించిన వివరాలను నమోదు చేయడంతోపాటు కుటుంబ సభ్యుడి ఆధార్ ఓటీపీ లేదా బయోమెట్రిక్ నమోదు చేయాలి. అయితే మొబైల్ యాప్ సక్రమంగా పనిచేయకపోవడం, గంటల తరబడి సర్వర్ మొరాస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కొక్క ఇంటి వద్ద రెండు మూడు గంటలపాటు నిరీక్షించాల్సి వస్తున్నది. దీంతో కుటుంబ పెద్దలు, సర్వే సిబ్బంది అష్టకష్టాలు పడుతున్నారు. ఈ నెల 28వ తేదీలోగా కులగణన సర్వే పూర్తిచేయడం కష్టమేనని అంటున్నారు.

క్రైం... crime news

ఆటో అదుపుతప్పి బోల్తా: మహిళ మృతి

» మరో నలుగురికి తీవ్ర గాయాలు



మృతిచెందిన చలంశెట్టి నాగమణి

కశింకోట, జనవరి 23: మండలంలో బయ్యవరం వద్ద జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున ఆటో బోల్తా పడిన ఘటనలో ఒక మహిళ మృతిచెందింది. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించి సీఐ కె.వినోద్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. ఎలమంచిలి మునిసిపాలిటీ పరిధిలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన చలంశెట్టి నాగమణి(53), గల్లా లక్ష్మి, బొద్దపు సత్యవతి, మరో నలుగురు మహిళలు కలిసి మంగళవారం తెల్లవారుజామున ఒక ఆటోలో అనకాపల్లి కూరగాయల మార్కెట్‌కు బయలుదేరారు. అప్పటికే మంచు దట్టంగా కురుస్తుండడంతో విజిబిలిటీ తగ్గిపోయింది. 4.30 గంటల సమయంలో కశింకోట మండలం బయ్యవరం వద్దకు వచ్చేసరికి ముందు వెళుతున్న లారీ అతి సమీపానికి వచ్చే వరకు కనిపించకపోవడంతో ఆటో డ్రైవర్ ఆకస్మికంగా బ్రేకులు వేశాడు. దీంతో ఆటో బోల్తా పడింది. చలంశెట్టి నాగమణి తలకు తీవ్రగాయమవడంతో అక్కడికక్కడే మృతిచెందింది. నలుగురు తీవ్రంగా గాయపడగా, మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో విశాఖ కేజీహెచ్‌కు పంపారు. కాగా వీరంతా రోజూ అనకాపల్లి మార్కెట్‌లో కూరగాయలు కొనుగోలు చేసి, వాటిని చిన్నపాటి క్యారీ బ్యాగుల్లో ప్యాకింగ్ చేసి రైళ్లలో ప్రయాణికులకు అమ్ముతూ జీవనం సాగిస్తుంటారు. మృతురాలు నాగమణి చిన్న కుమార్తె లగిశెట్టి విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

మద్యం మత్తులో గ్యాస్ సిలిండర్‌పై పడి ఒకరి మృతి

గొలుగొండ, జనవరి 23: మద్యం మత్తులో గ్యాస్ సిలిండర్‌పై పడిన ఓ వ్యక్తి మృతి చెందినట్టు ఎస్‌ఐ నారాయణరావు మంగళవారం తెలిపారు. దీనికి సంబంధించి ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తమల్లంపేట గ్రామంలో కిల్లాడ నానాజీ(50)అనే వ్యక్తి మద్యం మత్తులో ఇంట్లో గ్యాస్ సిలిండర్‌పై పడి మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం రాత్రి నానాజీ మద్యం మత్తులో ప్రమాదవశాత్తూ గ్యాస్ సిలిండర్‌పై పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. అతనిని 108 వాహనంలో నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్టు ఎస్‌ఐ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు ఆయన తెలిపారు.

కారు, ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరి మృతి

» మరొకరికి తీవ్ర గాయాలు



రహదారి పక్కకు దూసుకుపోయిన కారు

జి.మాడుగుల, జనవరి 23: మండలంలోని కె.కోడాపల్లి కవలపూలు గ్రామ సమీపంలో ఎదురెదురుగా ప్రయాణిస్తున్న కారు, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటనకు సంబంధించి స్థానికుల కథనం ప్రకారం.. మంగళవారం ఉదయం జి.మాడుగుల మండలం గొప్పులపాలెం గ్రామానికి చెందిన జగ్గం దొర అర్జున్(36), సింహాచలం ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళుతున్నారు. అదే సమయంలో జి.మాడుగుల నుంచి పాడేరు వెళుతున్న కారు కె.కోడాపల్లి కవలపూలు గ్రామ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. దీంతో అర్జున్ సంఘటన స్థలంలో మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన సింహాచలాన్ని 108 వాహనంలో పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. సింహాచలం ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు.

కారు ఢీకొనడంతో ముగ్గురికి తీవ్రగాయాలు

లంకెలపాలెం, జనవరి 23: కారు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. పరవాడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సబ్బవరం గ్రామానికి చెందిన ఎం.బాలాజీ, ఎస్.జగదీశ్, జె.విజయ్‌కుమార్‌లు ద్విచక్ర వాహనంపై మడకపాలెం నుంచి వస్తున్నారు. లంకెలపాలెం నుంచి సబ్బవరం వెళ్లే దారిలో మంత్రిపాలెం జంక్షన్ వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. దీంతో ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఎస్‌ఐ సురేశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

5 మద్యం సీసాలు స్వాధీనం

లంకెలపాలెం, జనవరి 23: పాన్ షాపుపై పోలీసులు దాడి చేసి ఐదు మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ సురేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. లంకెలపాలెం గ్రామానికి చెందిన జోగా అప్పారావు పాన్‌షాప్ నిర్వహిస్తున్నాడు. అయితే మద్యాన్ని విక్రయిస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. ఎస్‌ఐ సురేశ్, పోలీసు సిబ్బంది దాడులు నిర్వహించి ఐదు మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అప్పారావుపై కేసు నమోదు చేశారు.

మోటారు సైకిల్ చోరీ కేసులో ముగ్గురికి జైలు శిక్ష

కశింకోట, జనవరి 23: మండలంలోని జి.భీమవరంలో మోటారు సైకిలు దొంగిలించిన కేసులో ముగ్గురు ముద్దాయిలకు ఒక సంవత్సరం నాలుగు నెలలపాటు జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పుచెప్పారని సీఐ కె.వినోద్‌బాబు తెలిపారు. బైక్ చోరీకి గురైనట్టు 2020 జనవరి 1న ఫిర్యాదు అందిందని, దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. శుభాల గడారి, సుబాశ్ గడారి, ఆబలా బరిక్‌లను అరెస్టు చేసి చేశారు. పలు వాయిదాల అనంతరం నిందితులు నేర చేసినట్టు రుజువు కావడంతో వీరికి 16 నెలలపాటు జైలు శిక్ష విధిస్తూ 12వ ఏఎంఎం కోర్టు జడ్జి బి.వి.విజయలక్ష్మి మంగళవారం తీర్పు చెప్పారు.

బీసీలకు సీఎం జగన్ మోసం

» తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు అనిత ధ్వజం



మాట్లాడుతున్న అనిత

ఎస్.రాయవరం, జనవరి 23 : నా బీసీలు అంటూ వారిని అడ్డంగా మోసం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ధ్వజమెత్తారు. మండలంలోని రేవుపోలవరంలో మంగళవారం సాయంత్రం పల్లె పలకరింపు, జయహో బీసీ సమావేశ కార్యక్రమాలను ఆమె నిర్వహించారు. ఇందులో తొలుత గ్రామంలోని అన్ని వీధుల్లోని ఇంటింటికి తిరుగుతూ అనిత టీడీపీ మేనిఫెస్టో గురించి వివరించారు. అనంతరం నిర్వహించిన జయహో బీసీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ బీసీల అభివృద్ధికి పెద్దపీట వేశారని, తరువాత బీసీలకు అన్ని విధాలా సహకరించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. టీడీపీ హయాంలో బీసీ కార్పొరేషన్ ద్వారా ఎన్నో రుణాలను చంద్రబాబు ఇచ్చారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, మాజీ ఎంపీపీ యేజెర్ల వినోద్‌రాజు, నాయకులు గింజాల లక్ష్మణరావు, ఎన్. వెంకటరాజు, అల్లు నరసింహమూర్తి, కోడా లోవరాజు, గంపల అప్పన్న, చోడిపల్లి బంగారి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్‌కు నోటీసులు

విశాఖపట్నం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నానికి చెందిన ఎమ్మెల్సీ సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్‌కు శాసన మండలి చైర్మన్ నోటీసులు జారీచేశారు. ఆయన ఇటీవల వైసీపీకి రాజీనామా చేసి జనసేనలో చేరారు. ఈ నేపథ్యంలో 'ఒక పార్టీ తరపున ఎమ్మెల్సీగా ఎన్నికై, వేరే పార్టీలోకి మారిన మీపై ఎందుకు అనర్హత వేటు వేయకూడదో చెప్పాలంటూ' నోటీసు పంపించారు. ఇది వారం రోజుల క్రితమే వచ్చినట్టు తెలిసింది. దీనికి సమాధానం ఇవ్వడానికి తనకు పది రోజుల వ్యవధి కావాలని వంశీకృష్ణ కోరినట్టు సమాచారం.

చికెన్ ధరలు	
బ్యాగ్	రూ.లలో
రైతు ధర	95.00
లైవ్ ధర	115.00
విత్ స్కిన్	200.00
స్కిన్‌లెస్	210.00

కోడి గుడ్లు (నెక్)	
వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	565
విజయనగరం	569
శ్రీకాకుళం	569

'సౌత్'లో వైసీపీకి ఎదురుగాలి

ఎన్నికల ముంగిట నియోజకవర్గంలో అయోమయ పరిస్థితి

» ఇప్పటికే ఇద్దరు కార్పొరేటర్లు పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరిక
» ఉత్తరాంధ్ర పట్టభద్రుల స్థానానికి పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ కూడా గుడ్‌బై
» వాసుపల్లికి టికెట్ ఇస్తే సహకరించబోమంటున్న కార్పొరేటర్లు
» ఇటీవల నలుగురిని సస్పెండ్ చేసినట్టు ప్రకటించిన అధిష్ఠానం
» నాలుగు రోజుల క్రితం శాసనసభ్యుడు ఏర్పాటుచేసిన సమావేశానికి ఒకే ఒక్క కార్పొరేటర్ హాజరు
» మరోవైపు సొంత సామాజికవర్గంలోనూ వాసుపల్లిపై వ్యతిరేకత
» తాజా పరిణామాలతో అయోమయంలో కార్యకర్తలు



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ఎన్నికల ముంగిట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలో పరిస్థితులు ప్రతికూలంగా మారుతున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌ను వచ్చే ఎన్నికల్లో పోటీకి దింపాలని నిర్ణయించిన తర్వాత ఒకరి తర్వాత ఒకరు కార్పొరేటర్లు పార్టీకి దూరమవుతున్నారు. సీఎం పర్యటనపై ఆయన ఇటీవల ఏర్పాటుచేసిన సమావేశానికి ఒకే ఒక్క కార్పొరేటర్ హాజరయ్యారు. మరోవైపు ఎమ్మెల్యేపై సొంత సామాజికవర్గం నుంచి కూడా తీవ్రస్థాయిలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

2019 ఎన్నికల్లో దక్షిణ నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున పోటీ చేసి గెలిచిన వాసుపల్లి గణేష్‌కుమార్ తర్వాత వైసీపీ పంచన చేరారు. అయితే అప్పటికే వైసీపీలో ఉన్న నేతలకు, వాసుపల్లికి మధ్య సఖ్యత కుదరలేదు. దక్షిణ నియోజకవర్గంలో 12 వార్డులు పూర్తిగా, రెండు వార్డులు పాక్షికంగా ఉండగా జీవీఎంసీ ఎన్నికల్లో వైసీపీ ఏడింటిని గెలుచుకుంది. మూడు టీడీపీ, ఒకటి జనసేన దక్కించుకోగా, మూడుచోట్ల ఇండిపెండెంట్లు గెలుపొందారు. ఫలితాలు వచ్చిన తర్వాత ఇండిపెండెంట్లుగా గెలిచిన ముగ్గురితోపాటు టీడీపీ నుంచి గెలిచిన కార్పొరేటర్ ఒకరు వైసీపీలో చేరడంతో వైసీపీ బలం నియోజకవర్గంలో 11కి పెరిగింది. అయితే అందులో కొందరు మొదటి నుంచి వాసుపల్లిని వ్యతిరేకిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో వాసుపల్లికి టికెట్ ఇస్తున్నట్టు అధిష్ఠానం పరోక్షంగా ప్రకటించడంతో నియోజకవర్గంలో ముసలం మొదలైంది. వాసుపల్లి వ్యవహారశైలి బాగోలేదంటూ...ఇండిపెండెంట్లుగా గెలిచి వైసీపీలో చేరిన 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు, 39వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ సాదిక్ పార్టీని వీడి జనసేనలో చేరిపోయారు. ఇక పార్టీ ఆవిర్భావం నుంచి ఉండి, ఉత్తరాంధ్ర పట్టభద్రుల స్థానానికి పోటీ చేసిన రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ కూడా వాసుపల్లితో కలిసి పనిచేయలేనంటూ రెండు వారాల కిందట వైసీపీకి రాజీనామా చేశారు. అదేవిధంగా వాసుపల్లికి టికెట్ ఇస్తే సహకరించబోమని 29వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి నారాయణరావు, 31వ వార్డు కార్పొరేటర్ బిపిన్‌జైన్, 37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకిరామ్‌తోపాటు ఇండిపెండెంట్‌గా గెలిచి వైసీపీకి మద్దతుగా నిలిచిన 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు పలుమార్లు బహిరంగంగానే ప్రకటించారు. వైసీపీకి రాజీనామా చేసిన సీతంరాజు సుధాకర్‌తో వారం రోజుల కిందట నలుగురు కార్పొరేటర్లు విలేకరుల సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే వాసుపల్లిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ విషయాన్ని పార్టీ అధిష్ఠానం సీరియస్‌గా పరిగణించి ఆ నలుగురు కార్పొరేటర్లను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. దీనివల్ల మిగిలిన కార్పొరేటర్లు వాసుపల్లికి వ్యతిరేకంగా మాట్లాడరని పార్టీ పెద్దలు భావించినప్పటికీ మరో ముగ్గురు కార్పొరేటర్లు కూడా పార్టీని వీడిపోవాలనే యోచనలో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈనెల 19న ఎమ్మెల్యే వాసుపల్లి తన కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య నేతలు, కార్యకర్తలు విస్తృతస్థాయి సమావేశానికి 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి ఒక్కరే హాజరయ్యారు. 36వ వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్, టీడీపీ నుంచి గెలిచి తర్వాత వైసీపీకి మద్దతుగా నిలిచిన 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి, 28వ వార్డు కార్పొరేటర్ పల్లా అప్పలకొండలు గైర్హాజరయ్యారు. వాసుపల్లిపై కార్పొరేటర్లలో ఉన్న వ్యతిరేకతకు అంతకంటే నిదర్శనం ఏం కావాలని ఆయన వ్యతిరేక వర్గం ప్రచారం ప్రారంభించింది.

మరోవైపు వాసుపల్లికి సొంత సామాజికవర్గంలో కూడా మద్దతు కరువైంది. ఆయనకు టికెట్టు ఇవ్వొద్దని, ఒకవేళ ఇచ్చినా తాము సహకరించబోమంటూ ఆ మధ్య మత్స్యకార సంఘ నేతలు బహిరంగంగానే ప్రకటించారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి రోజురోజుకీ దిగజారుతోందని, అధిష్ఠానం కూడా నివారణ చర్యలపై దృష్టిసారించకుండా మొండిగా ముందుకువెళుతోందంటూ పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల కట్టడికి సీసీ కెమెరాలు దోహదం

» ఎంపీ డాక్టర్ సత్యవతి
» 17 కూడళ్లలో ఏర్పాటుచేసిన 40 సీసీ కెమెరాలు ప్రారంభం



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎంపీ సత్యవతి



సీసీ కెమెరాల పనితీరును పరిశీలిస్తున్న ఎంపీ సత్యవతి, కలెక్టర్

అనకాపల్లి టౌన్, జనవరి 23: శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాలకు పాల్పడిన వారిని త్వరగా పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని ఎంపీ డాక్టర్ బీవీ సత్యవతి అన్నారు. అనకాపల్లి పట్టణంలో వివిధ చోట్ల రూ.10 లక్షల ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన 40 సీసీ కెమెరాలను మంగళవారం రాత్రి కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, ఎస్పీ కేవీ మురళీకృష్ణతో కలిసి ఆమె ప్రారంభించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ప్రదేశాల్లో విధి నిర్వహణలో వున్న పోలీసుల స్పందనను వీరు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ సత్యవతి మాట్లాడుతూ, ఏ సంఘటన జరిగినా పోలీసులు వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టడానికి సీసీ కెమెరాలు దోహదపడతాయని చెప్పారు. కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి మాట్లాడుతూ, బొజ్జన్నకొండ రోడ్డుతోపాటు ముఖ్యమైన ప్రదేశాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ, పట్టణంలోని 17 ప్రధాన కూడళ్లల్లో 40 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. వీటిని పోలీస్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ ఎస్పీ వి జయభాస్కర్, అనకాపల్లి డీఎస్పీ వి.సుబ్బరాజు, ట్రైనీ డీఎస్పీ భవ్యారెడ్డి, సీఐలు జి.శంకరరావు, నీలయ్య, పైడపునాయుడు, వినోద్‌బాబు, రవికుమార్, వైసీపీ అనకాపల్లి సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్, డాక్టర్ కె.విష్ణుమూర్తి పాల్గొన్నారు.

వైసీపీ పాలనకు చరమగీతం పాడాలి

» టీడీపీ జిల్లా అధ్యక్షుడు నాగజగదీశ్వరరావు పిలుపు
» పార్టీ కార్యాలయంలో లోకేశ్ జన్మదిన వేడుకలు



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న బుద్ద నాగజగదీశ్వరరావు, టీడీపీ, జనసేన నాయకులు

అనకాపల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనకు ఓటు ద్వారా చరమ గీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బుద్ద నాగజగదీశ్వరరావు అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువగళం పాదయాత్ర ద్వారా లోకేశ్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారని, తండ్రికి తగ్గ తనయుడిగా భవిష్యత్తులో ప్రజారంజక పాలన అందిస్తారని అన్నారు. త్వరలో టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని, రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందని చెప్పారు.

అనంతరం కేక్ కట్ చేసి, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తరువాత ఎన్టీఆర్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అనకాపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ, జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి పరుచూరి భాస్కరరావు, టీడీపీ నాయకులు దాడి రత్నాకర్, డాక్టర్ కేకేవీఏ నారాయణరావు, మాదంశెట్టి నీలబాబు, కోట్ని రామకృష్ణ, కాయల మురళి తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు

» మైనింగ్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు
» ఎక్సకవేటర్ సీజ్, గ్రావెల్ తవ్వకందారునిపై కేసు
» రూ.30 వేలు అపరాధ రుసుము విధింపు



గంగవరంలో అనుమతులు లేకుండా గ్రావెల్ తవ్వుతున్న దృశ్యం

సబ్బవరం, జనవరి 23: మండలంలోని గంగవరంలో (జీవీఎంసీ 88వ వార్డు) జగనన్న కాలనీకి అనుకొని ఉన్న లే-అవుట్‌లో అక్రమంగా గ్రావెల్ తవ్వి తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి, రూ.30 వేలు అపరాధ రుసుము విధించినట్టు మైనింగ్ రాయల్టీ అధికారి స్వాతి చెప్పారు. ఇందుకు సంబంధించి ఆమె వెల్లడించిన వివరాలిలా వున్నాయి.. పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ కోసం గంగవరం గ్రామానికి చెందిన రైతు జనపరెడ్డి రామునాయుడు నుంచి సర్వే నంబరు 57లో కొంత భూమిని ప్రభుత్వం సమీకరించింది. జగనన్న కాలనీ పేరుతో లేఅవుట్ వేసిన అధికారులు... రామునాయుడుకు పరిహారం కింద కొంత స్థలాన్ని కేటాయించారు. ఈ స్థలం చదును పేరిట కొన్ని రోజులుగా రామునాయుడు మైనింగ్ అధికారుల నుంచి అనుమతులు తీసుకోకుండా గ్రావెల్ తవ్వకాలు చేపట్టి అమ్ముకుంటున్నాడు. స్థానికులు కొందరు ఈ విషయాన్ని మీడియా ప్రతినిధులకు తెలియపరిచారు. విలేకరులు గంగవరంలో గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్న ప్రదేశం వద్దకు వెళ్లగా, జనపరెడ్డి రామునాయుడు ఆగ్రహం వ్యక్తం చేస్తూ దుర్భాషలాడాడు. దీంతో విలేకరులు మైనింగ్, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. మైనింగ్ శాఖ రాయల్టీ అధికారి స్వాతి, వీఆర్వో వెంకటేశ్ వచ్చి పరిశీలించారు. అనుమతులు లేకుండా గ్రావెల్ తవ్వి, ఇక్కడి నుంచి తరలించినందుకు రామునాయుడుపై కేసు నమోదు చేశారు. అంతేకాక రూ.30 వేలు అపరాధ రుసుము విధించారు. గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్న ఎక్సకవేటర్‌ను స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించనున్నట్టు ఆమె చెప్పారు.

జగన్, షర్మిల రాజకీయ డ్రామాలు

» డీబీపీ రాష్ట్ర అధ్యక్షురాలు అన్నపూర్ణ ఆరోపణ

పాయకరావుపేట, జనవరి 23: అన్నాచెల్లెళ్లయిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల చెరో పార్టీలో వుంటూ రాజకీయ డ్రామాలకు తెరలేపారని దళిత బహుజన పార్టీ (డీబీపీ) రాష్ట్ర అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ ఆరోపించారు. మంగళవారం ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించి ఆంధ్రులకు తీరని ద్రోహం చేసిన కాంగ్రెస్ పార్టీకి, నాడు పార్లమెంటులో మద్దతు ఇచ్చిన బీజేపీకి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. రాష్ట్ర విభజన తరువాత ఏపీకి ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు ఇవ్వకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఆమె ధ్వజమెత్తారు. పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, వైఎస్ఆర్ పేరు చెప్పుకుంటూ రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు.

రేపటి నుంచి చోడవరంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

అక్కిరెడ్డిపాలెం, జనవరి 23: అనకాపల్లి జిల్లా చోడవరం మండలం అంకుపాలెంలో ఈ నెల 25 నుంచి రాష్ట్ర స్థాయి మహిళల, జిల్లా స్థాయి పురుషుల కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్టు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉరుకూటి రాజేశ్వరి, అధ్యక్షుడు పి.కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. కనకదుర్గ అమ్మవారి పరస సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించే ఈ పోటీల్లో రాష్ట్ర స్థాయి మహిళల కబడ్డీ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచే జట్లకు రూ.40 వేలు, రూ.30 వేలు, మూడు, నాలుగు స్థానాల్లో నిలిచే వారికి రూ.20 వేలు, రూ.పది వేల చొప్పున నగదు బహుమతులను అందజేస్తామన్నారు. అదేవిధంగా జిల్లా స్థాయి పురుషుల కబడ్డీ పోటీల్లో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచే జట్లకు రూ.20 వేలు, 15 వేలు, పది వేలు, ఐదు వేల రూపాయిల చొప్పున అందజేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల జట్లు 7680005666 సెల్ నంబర్‌కు ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని వారు కోరారు.

డ్వాక్రా సంఘాలకు రూ.273.56 కోట్లు ఆసరా

» నమూనా చెక్కు విడుదల చేసిన కలెక్టర్

అనకాపల్లి కలెక్టరేట్, జనవరి 23: వైఎస్ఆర్ ఆసరా పథకం (నాలుగో విడత రుణ మాఫీ) కింద జిల్లాలో జిల్లాలో 34,944 సంఘాలకు చెందిన 3,63,479 మంది మహిళలకు రూ.273.56 కోట్లు మంజూరైనట్టు కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి తెలిపారు. మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండలో నిర్వహించిన సభలో సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆసరా నిధులను బటన్ నొక్కి విడుదల చేయగా, ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సొమ్మును డ్వాక్రా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం నమూనా చెక్కును విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శచీదేవి, డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

2047నాటికి దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

» సీనియర్ ఐఏఎస్ అధికారి పీయూష్ కుమార్



మాట్లాడుతున్న పీయూష్ కుమార్

ఎస్.రాయవరం, జనవరి 23: భారత దేశం 2047నాటికి పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించాలన్నదే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశమని సీనియర్ ఐఏఎస్ అధికారి పీయూష్ కుమార్ అన్నారు. ఎస్.రాయవరంలో మంగళవారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ఆయన మాట్లాడుతూ, వచ్చే 25 సంవత్సరాల్లో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ప్రజలందరూ సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాల పథకాలను అమలు చేస్తున్నదన్నారు. జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో పీఎం కిసాన్ పథకం ద్వారా 2,65,778 మంది రైతులు లబ్ధి పొందుతున్నారని, జల జీవన్ మిషన్ పథకం ద్వారా 2,63,000 ఇళ్లకు కొళాయిలు ఏర్పాటుచేశామని, హౌసింగ్ పథకం కింద 62,000 ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. ఆయుష్మాన్ భారత్‌కు సంబంధించి జిల్లాలో తొమ్మిది లక్షల మందిని గుర్తించామని, వీరిలో ఇప్పటి వరకు 79 వేల మందికి కార్డులు పంపిణీ చేశామన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అధికారులు సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. పలువురు మహిళలకు వంట గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖలకు చెందిన జిల్లా అధికారులతోపాటు ఎంపీడీవో ఎన్‌వీ రామచంద్రమూర్తి, తహసీల్దార్ విజయకుమార్, డీటీ శ్యామ్, వైస్ ఎంపీపీలు బి.గోవిందరావు, అప్పన్న, జడ్పీటీసీ సభ్యురాలు కె.దేవి, సర్పంచ్ భూపతి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక డిపో వద్ద గందరగోళం



ఇసుక డిపోవద్ద గుమిగూడిన వారితో మాట్లాడుతున్న ఎస్‌ఐ విభీషణరావు



ఇసుక కూపన్ల కోసం పడిగాపులు

నక్కపల్లి, జనవరి 23: నక్కపల్లి డిపో వద్ద సెప్టెంబరు నుంచి డిసెంబరు వరకూ ఇసుక నిల్వలు లేకపోవడంతో ప్రజలు, జగనన్న కాలనీ లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇటీవల కావల్సినంత ఇసుకను వందలాది లారీల్లో నక్కపల్లి డిపోకు తీసుకువచ్చారు. దీంతో ఇసుకకు డిమాండ్ ఏర్పడింది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఇసుక డిపో వద్ద రద్దీ ఏర్పడింది. ఒకవైపు జగనన్న కాలనీ లబ్ధిదారులు, మరొకవైపు ట్రాక్టర్ల డ్రైవర్లు ఇసుక కోసం వెళ్లారు. ఇసుక డిపోవద్ద నిర్వహణ సంస్థ సిబ్బంది జగనన్న కాలనీలకు సంబంధించి నేరుగా లబ్ధిదారులే రావాలని మెలిక పెట్టారు. అప్పటికే వచ్చిన కొంతమంది లబ్ధిదారులు, ముఖ్యంగా మహిళలు గంటల కొద్దీ నిరీక్షించారు. ఇసుక ట్రాక్టర్ల యజమానులు లబ్ధిదారుల పేర్లతో కూపన్లు తెచ్చి తరలిస్తున్నారని సిబ్బంది కూపన్లు జారీలో తీవ్ర జాప్యం చేశారు. ఈ క్రమంలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకుని ఎస్‌ఐ విభీషణరావు ఉభయులతో మాట్లాడారు. ఇసుకకు సంబంధించి రోజుకు రెండు, మూడు ట్రిప్పులు ఇసుక కావాలంటే నేరుగా లబ్ధిదారులే అన్ని పర్యాయాలు రావడం కష్టమవుతుంది కదా ?అన్నారు. ట్రాక్టర్ యజమానులు కూడా తాము లబ్ధిదారుల కూపన్లతో వ్యాపారం చేయడం లేదని, ఎవరి కూపను వుంటే వారికే ఇసుక తోలుతున్నామని చెప్పారు. కేవలం ఒకసారి మాత్రం లబ్ధిదారులు వచ్చేలా చూసి, రద్దీ లేకుండా ఇసుక కూపన్లు ఇవ్వాలని ఎస్‌ఐ సిబ్బందికి సూచించడంతో గొడవ సద్దుమణిగింది.

బొజ్జన్నకొండ అభివృద్ధికి చర్యలు

» మంత్రి గుడివాడ అమర్‌నాథ్



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి అమర్‌నాథ్

తుమ్మపాల, జనవరి 23 : ప్రముఖ పర్యాటక కేంద్రం బొజ్జన్నకొండ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పేర్కొన్నారు. మంగళవారం బొజ్జన్నకొండ వద్ద ఎంపీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైన్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికే తలమానికంగా బొజ్జన్నకొండ ఉంటుందని చెప్పారు. ఇక్కడ అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని భవిష్యత్తులో పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బీవీ సత్యవతి, జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, తుమ్మపాల సర్పంచ్ తట్టా పెంటయ్యనాయుడు, మలసాల భరత్‌కుమార్, డాక్టర్ విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ రిటైర్డు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తుమ్మపాల, జనవరి 23 : ఆర్టీసీ రిటైర్డు కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆర్టీసీ రిటైర్డు ఎంప్లాయిస్ యూనియన్ అనకాపల్లి డిపో అధ్యక్షుడు విత్తనాల పోతురాజు డిమాండ్ చేశారు. మంగళవారం అనకాపల్లిలో జరిగిన ఆర్టీసీ రిటైర్డు కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ సమస్యలను చర్చించేందుకు ఈనెల 26న విశాఖ స్టీల్ సిటీ డిపో వద్ద జరిగే జనరల్ బాడీ సమావేశాన్ని కార్మికులు విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో డిపో యూనియన్ కార్యదర్శి వీవీ సత్యనారాయణ, లక్ష్మణరావు పాల్గొన్నారు.

పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు



ఆపరేషన్ చేయించుకున్న వారికి మందులు అందజేస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, జనవరి 23 : స్థానిక ఏఎంఏఎం రోటరీ కంటి ఆస్పత్రిలో మంగళవారం ఎనిమిది మంది పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించారు. సోమవారం ఆస్పత్రికి వచ్చిన 36 మందికి నేత్ర వైద్య సహాయకురాలు పి. దేవి కంటి పరీక్షలు చేయగా.. ఎనిమిది మందికి ఆపరేషన్‌లకు నిర్ధారించారు. దీంతో మంగళవారం డాక్టర్ కె. మల్లేశ్వరరావు ఎనిమిది మందికి ఐఓఎల్ ఆపరేషన్లు నిర్వహించారు. ఆపరేషన్లు చేయించుకున్న రోగులకు వి. వెంకటరాజు ఐదు రోజులకు సరిపడా మందులను అందజేశారని కంటి ఆస్పత్రి చైర్మన్ రవిరాం జవహర్ తెలిపారు.

కొనసాగుతున్న న్యాయవాదుల దీక్షలు

అనకాపల్లి టౌన్, జనవరి 23 : స్థానిక కోర్టు వద్ద న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం దీక్షా శిబిరాన్ని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరుచూరి భాస్కరరావు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శేఖరమంత్రి సాయి వెంకటలక్ష్మణరావు, కార్యదర్శి సూరా శ్రీనివాస్ పాల్గొన్నారు.

జనసేనలో పలువురు చేరిక



గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో జనసేనలో చేరిన కార్యకర్తలు

పాయకరావుపేట రూరల్, జనవరి 23 : కోటవురట్ల మండలానికి చెందిన పలువురు మంగళవారం జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మండలంలోని గుంటపల్లిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి గెడ్డం బుజ్జి వీరందరికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు అభినందనలు

అనకాపల్లి టౌన్, జనవరి 23 : అంగన్‌వాడీలు 42 రోజులుగా అంకుఠిత దీక్షతో రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కొని సమ్మె చేసి కోర్కెలు సాధించుకున్న అంగన్‌వాడీలకు సీపీఎం జిల్లా కార్యదర్శి కె. లోకనాథం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. అంగన్‌వాడీలు 30 ఏళ్లకు పైగా గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు ఎన్నో సేవలందిస్తున్నారన్నారు. నాలుగేళ్లుగా వేతనాలు పెరగకపోవడంతో ఇబ్బందులు పడ్డారన్నారు. అంగన్‌వాడీలు శాంతియుతంగా ఆందోళన చేపట్టి కోర్కెలను సాధించుకోవడం అభినందనీయమన్నారు.

'ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో రాణించాలి'

సబ్బవరం, జనవరి 23 : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో రాణించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఎంపీపీ బోకం సూర్యకుమారి సూచించారు. మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను ఆమె తన చాంబర్‌లో మంగళవారం అభినందించి, క్రీడా పరికరాలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌వో కిరణ్‌కుమారి, ఎంపీడీవో రమేశ్‌నాయుడు, తహసీల్దార్ సత్యనారాయణ, ఏవో బాబూరావు, డీటీ వెంకట్, సర్పంచులు ఎస్.నారాయణమూర్తి, బోకం రామునాయుడు, బోను నాయుడు పాల్గొన్నారు.

రామాలయానికి రూ. 2 లక్షలు విరాళం



విరాళం అందజేస్తున్న పారిశ్రామికవేత్త బోకం శ్రీనివాస్

సబ్బవరం, జనవరి 23: మండలంలోని తవ్వవానిపాలెంలో నిర్మించిన రామాలయంలో సంగీత వాయిద్యాలతోపాటు మౌలిక సదుపాయల కల్పనకు పారిశ్రామివేత్త బోకం శ్రీనివాస్ రూ.రెండు లక్షలను కమిటీ సభ్యులకు మంగళ వారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బోకం స్వామినాయుడు, మాజీ సర్పంచ్ బోకం అప్పలనాయుడు పాల్గొన్నారు.

నేడు, రేపు బోర్లుకు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఎస్.రాయవరం, జనవరి 23: మండలంలోని కొరుప్రోలు సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో బుధ, గురువారాల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బోర్లుకు విద్యుత్ సరఫరా ఉండదని ఈపీడీసీఎల్ అనకాపల్లి ఈఈ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల్లో భాగంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. అలాగే పెదగుమ్ములూరు సబ్‌స్టేషన్ పరిధిలోని పెదగుమ్ములూరు, చినగుమ్ములూరు, గోకులపాడు, దార్లపూడి సబ్‌స్టేషన్ పరిధిలో దార్లపూడి, చెల్లాపురం, ఏటికొప్పాక, ములకలాపల్లి, కొత్తలి, చినగుమ్ములూరు బోర్లుకు విద్యుత్ నిలిచిపోతుందన్నారు.

ఘనంగా లోకేశ్ జన్మదిన వేడుకలు

» అనకాపల్లిలో రక్తదాన శిబిరానికి విశేష స్పందన » దాడి వీరభద్రరావు, పీలా గోవింద, రత్నాకర్, పరుచూరి భాస్కరరావు హాజరు



అనకాపల్లిలో కేకు కట్ చేస్తున్న టీడీపీ, జనసేన నాయకులు



నక్కపల్లి: ఉద్దండపురంలో లోకేశ్ బర్త్ డే కేక్ కట్ చేస్తున్న వంగపూడి అనిత

అనకాపల్లి టౌన్, జనవరి 23 : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు స్థానిక గవరపాలెం వీవీ రమణ రైతు భారతిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన శిబిరంలో 500 మంది రక్తదానం చేశారు. ఈ శిబిరాన్ని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు సందర్శించారు. అనంతరం లోకేశ్ జన్మదిన కేక్‌ను మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద, యువ నాయకుడు రత్నాకర్, రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ, 84వ వార్డు ఇన్‌చార్జి మాదంశెట్టి నీలబాబు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పరుచూరి భాస్కరరావు కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ.. లోకేశ్ జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. యువ నేత రత్నాకర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్‌కు రక్తం సరఫరా చేయాలనే ఉద్దేశంతో భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. అలాగే శంకర్ ఫౌండేషన్ సారథ్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం కూడా నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు, కళ్లద్దాలు పంపిణీ చేస్తున్నామన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

అనకాపల్లి: మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కార్యాలయంలో లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేశారు. అలాగే రింగ్‌రోడ్డులోని దివంగత నేత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రామాలయంలో లోకేశ్ పేరుతో ప్రత్యేక పూజలు చేయించారు. ఎన్టీఆర్ ఆసుపత్రిలో రోగులకు, గర్భిణులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, టీడీపీ నాయకులు మళ్ల సురేంద్ర, కోట్ని బాలాజీ, ప్రసాద్, త్రినాథ్, రత్నకుమారి, సూర్యప్రభ తదితరులు పాల్గొన్నారు.

పరవాడలో.. టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను మంగళవారం పరవాడ సంతబయలు వద్ద ఘనంగా నిర్వహించారు. తొలుత జన్మదిన కేకును టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, పార్టీ నాయకులు పైలా సన్యాసిరావు మాస్టారు, ఇందల కొండలరావు, వియ్యపు చిన్న, పైలా చిన అక్కునాయుడు, మేడిశెట్టి బాలాజీనాయుడు పాల్గొన్నారు.

మునగపాకలో.. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మంగళవారం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్‌ను కట్ చేసి బాణసంచా కాల్చారు. అందరికీ స్వీట్లు పంచిపెట్టి, లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం లోకేష్ క్షేమం కోరుతూ తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, ఆడారి మంజు, భీమరశెట్టి శ్రీనివాసరావు, దాడి ముసిలినాయుడు, పెంటకోట విజయ్, మొల్లేటి సత్యనారాయణ, శరగడం యోగి నాగేశ్వరరావు, సబ్బి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



మునగపాకలో ఆలయం వద్ద కొబ్బరికాయలు కొడుతున్న పార్టీ శ్రేణులు

ఎలమంచిలిలో.. స్థానిక టీడీపీ కార్యాలయంలో మంగళవారం నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రతినిధి రాజాన నారాయణమ్మ, జిల్లా నేతలు కొఠారు సాంబ, రాజాన సూర్య నాగేశ్వరావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గొర్లె నానాజీ పాల్గొన్నారు.

పాయకరావుపేటలో.. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు కేక్‌ని కట్‌చేసి అందరికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పెదిరెడ్డి నాగవెంకటరమణ(పండు), టీడీపీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, నాయకులు పల్లా విలియంకేరి, లెక్కల గోవిందు, జూరెడ్డి ప్రసాద్, బత్తిన అచ్చిరాజు, వేములపూడి అప్పారావు, కట్టా శ్రీను, పెదిరెడ్డి నాగవెంకటరమణ, దువ్వి శ్రీను పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ వైస్ ఎంపీపీ గొర్రెల రాజబాబు, తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు ఆధ్వర్యంలో లోకేష్ బర్త్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి నాగు, తలారి రాజా, భజంత్రీల శివ, ముత్తి జగదీష్, కోడూరి నూకరాజు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో.. స్థానిక టీడీపీ కార్యాలయంలో నారా లోకేష్ జన్మదినంగా సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ కేక్ కట్ చేసి అందరికి పంచారు. టీడీపీ మండల అధ్యక్షుడు జనపరెడ్డి నరసింగరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మేరుగు బాపునాయుడు, నీరుకొండ నరసింగరావు, కె.సూర్యనారాయణ, పతివాడ చిన్నం నాయుడు, లాలం నాగేశ్వరరావు, కూనిశెట్టి రమణ, ధర్మిరెడ్డి నాయుడు బాబు, దేశంశెట్టి వెంకటరమణ, మామిడి శివఅప్పారావు పాల్గొన్నారు.

నక్కపల్లిలో.. మండలంలోని ఉద్దండపురంలో మంగళవారం తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో నారా లోకేశ్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే అనిత కేక్ కట్ చేశారు. ఉద్దండపురం ఆంజనేయస్వామి ఆలయంలో లోకేశ్ పేరుతో పూజలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్, టీడీపీ నాయకులు గింజాల లక్ష్మణరావు, వైబోయిన రమణ, అయినంపూడి అప్పలరాజు, నానేపల్లి రాఘవులు,ఎరుపిల్లి అప్పలరాజు,గింజాల శ్రీను పాల్గొన్నారు.

సబ్బవరంలో.. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు కేక్ కట్‌చేసి పార్టీ కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు గండి రవికుమార్, ఎం. మహలక్ష్మీనాయుడు, కోటాన అప్పారావు, కొరాడ శ్రీను, చైతన్య పాడాల శ్రీను, సూర్యనారాయణ, బి.అప్పలనాయుడు పాల్గొన్నారు.



ఎలమంచిలిలో కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు



పరవాడలో లోకేశ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అప్పలనాయుడు తదితరులు

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

కొత్తూరు, జనవరి 23 : స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయబాబు నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన



సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఏఎంఏఎల్ కళాశాల ప్రిన్సిపాల్ జయబాబు

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీఎస్ మహేశ్వరరావు, ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ టి. నిరంజన్‌కుమార్, సూపరింటెండెంట్ పి.అనురాధ పాల్గొన్నారు.

తుమ్మపాలలో.. మండలంలోని మామిడిపాలెం జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి ఉపాధ్యాయ బృందం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి గొంది చినబ్బాయి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ ధైర్యసాహసాలు నేటి యువతకు ఆదర్శం కావాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం హెచ్‌బీ శ్రీధర్, ఉపాధ్యాయులు సుబ్బారావు, వసంతరావు, సుబ్రహ్మణ్యం, స్వామి, దయాసాగర్, లక్ష్మి, ఉమా, విజయలక్ష్మి పాల్గొన్నారు.

అనకాపల్లి టౌన్‌లో.. స్థానిక కోర్టు వద్ద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయి వెంకట లక్ష్మణరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు నేతాజీ సుభాష్ చంద్రబోస్



నేతాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

జయంతిని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. నేతాజీ చిత్రపటానికి అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాసరావు, గాజువాక న్యాయవాది కరణం కళావతి, రాజేశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు జగపతి, శ్రీనివాస్, రామచంద్రరావు, రెడ్డి నాయుడు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా రింగురోడ్డులో అబ్దుల్ కలాం సేవా సంస్థ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి సంఘ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎ.ప్రవీణ్‌కుమార్, చిన్నియాదవ్ పాల్గొన్నారు.

నల్లమారమ్మతల్లిని దర్శించుకున్న టీడీపీ,జనసేన నాయకులు

కశింకోట, జనవరి 23 : మండలంలోని నూతనగుంటపాలెంలో నల్లమారమ్మ పండుగ మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, టీడీపీ యువ నాయకులు దాడి రత్నాకర్, జనసేన పార్టీ నియోజక ఇన్‌చార్జి పరుచూరి భాస్కరరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు వారి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు



నల్లమారమ్మతల్లిని దర్శించుకుంటున్న టీడీపీ నాయకులు

కాయల మురళీ, ఎలమంచిలి వెంకట్రావు, సంజీవ్, సింహాద్రి, సోమేష్, అప్పికొండ గణేష్, ఆనంద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పెన్షనర్ల ధర్నా రేపు

అనకాపల్లి టౌన్, జనవరి 23 : పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద 25వ తేదీన ధర్నా చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అనకాపల్లి తాలుకా యూనిట్ ప్రతినిధులు తెలిపారు. పలు సమస్యలపై ఆందోళన చేస్తున్నట్టు వారు తెలిపారు.

రైల్వే జోన్‌పై రాజకీయం

... 3వ పేజీ తరువాయి

చెబుతున్నాయి. అంతేకాకుండా కొత్తగా ఆ భూముల్లో 20 ఎకరాల్లో నీటి వనరులు ఉన్నాయని చెబుతున్నారని కూడా ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. ఈ లేఖ అందిన తరువాత అక్కడికి వెళ్లి పరిశీలిస్తే ఆక్రమణదారులు అలాగే ఉన్నారని, నీటి వనరులు ప్రస్తుతానికి ఏమీ లేవని, వర్షాలు పడితే నీరు చేరే అవకాశం ఉందని పేర్కొన్నారు. 52 ఎకరాల్లో 20 ఎకరాలు నీటి వనరులైతే..32 ఎకరాలనే ఉపయోగించుకోవలసి ఉంటుందని, అవి కూడా ఆక్రమణలు తొలగించాకే ఇవ్వాల్సి ఉంటుందని అంటున్నారు. లేఖ రాస్తే భూములు అప్పగించినట్టు ఎలా అవుతుందని, వాటికి సంబంధించిన పత్రాలు ఇవ్వాలని, అటువంటిదేమీ ఇప్పటివరకు జరగలేదని రైల్వే అధికారి ఒకరు తెలిపారు.

ఎన్నికల ముందు శంకుస్థాపనకు బీజేపీ నేతల పట్టు

గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి, ఇప్పటివరకు అమలు చేయకపోవడంపై విమర్శలు వస్తున్నాయని, జోన్ ఏర్పాటుకు రూ.106 కోట్లు కేటాయించినా, పనులు ప్రారంభించకపోవడంపై సమాధానం చెప్పుకోలేకపోతున్నామని ఉత్తరాంధ్ర బీజేపీ నాయకులు ఢిల్లీలో మొర పెట్టుకుంటున్నారు. జోన్ కార్యాలయాల శంకుస్థాపనకు ఏదో ఒక తేదీ ప్రకటించాలని కేంద్ర నేతలను కోరుతున్నారు. అందుబాటులో ఉన్న భూముల్లోనే ఎక్కడో ఓ చోట శంకుస్థాపన చేస్తే కొంత వరకు ప్రజలకు సమాధానం చెప్పుకునే వెసులుబాటు ఉంటుందని చెబుతున్నట్టుగా సమాచారం.

కొణతాల మాటలకు కౌంటర్‌గా ఎంపీ సత్యవతి ప్రకటన

మాజీ ఎంపీ కొణతాల రామకృష్ణ జనసేన పార్టీలో చేరడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం అనకాపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో రైల్వేజోన్ హామీ నిలుపుకోలేదని విమర్శించారు. దీనికి కౌంటర్‌గా అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతి సోమవారం అక్కడ విలేకరుల సమావేశం నిర్వహించి, ఫిబ్రవరిలోనే రైల్వే జోన్‌కు శంకుస్థాపన జరుగుతుందని ప్రకటించారు. అది రాజకీయ విమర్శలను తిప్పికొట్టడానికి చేసిన ప్రకటనే తప్ప అందులో వాస్తవం లేదని, దానిపై ఇంతవరకు తమకు ఎటువంటి సమాచారం లేదని రైల్వే వర్గాలు స్పష్టంచేశాయి.

నోరు మెదపని విశాఖ నాయకులు

విశాఖపట్నంలో రైల్వే జోన్‌పై వైసీపీకి చెందిన నాయకులు గానీ, బీజేపీలో హడావుడి చేస్తున్న నాయకులు గానీ ఇప్పుడు ఏమీ మాట్లాడడం లేదు. వైసీపీ నాయకులైతే అది తమకు సంబంధించిన విషయం కాదన్నట్టుగానే వ్యవహరిస్తున్నారు. జోన్ పనుల ప్రారంభంపై ఇక్కడ ఏ నాయకుడికీ స్పష్టమైన సమాచారం లేకపోవడం గమనార్హం.

ప్రభుత్వం ఆమోదించిన డిమాండ్లకు తక్షణమే జీవోలు విడుదల చేయాలి

... 3వ పేజీ తరువాయి

చేయాలని అంగన్‌వాడీలు పలుమార్లు ఆందోళనలు చేసినా ప్రభుత్వం స్పందించలేదన్నారు. రెండు నెలల క్రితం సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో అంగన్‌వాడీలు సమ్మె చేయాల్సి వచ్చిందని చెప్పారు. అయినప్పటికీ ప్రభుత్వం డిమాండ్లను నెరవేర్చకపోగా ఎస్మాను ప్రయోగించిందని, తరువాత షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసిందని అన్నారు. చివరికి 'చలో విజయవాడ' కార్యక్రమానికి వెళుతున్న అంగన్‌వాడీలను చిత్రహింసలకు గురి చేసిందని ఆరోపించారు. అయినప్పటికీ అంగన్‌వాడీలు మొక్కవోని ధైర్యంతో సమ్మెను కొనసాగించి విజయం సాధించారన్నారు. చర్చల్లో భాగంగా ప్రభుత్వం ఆమోదించిన డిమాండ్లకు సంబంధించి తక్షణమే జీవోలు విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం జాప్యం చేస్తే మళ్లీ ఉద్యమించడానికి సిద్ధం కావాలని అంగన్‌వాడీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.శంకరరావు, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కె.గోవిందరావు, ప్రాజెక్టు లీడర్ సత్యవేణి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ క్రీడాకారులకు ప్రోత్సాహం



క్రీడాకారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, జనవరి 23 : అంతర్జాతీయ టెన్నికాయిట్ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులను ఏపీ టెన్నికాయిట్ అసోసియేషన్ తరుపున రూ. లక్ష క్రీడా ప్రోత్సాహాన్ని మంగళవారం అందజేశారు. స్థానిక జీవీఎంసీ గవరపాలెం ఉన్నత పాఠశాలలో జరిగిన టెన్నికాయిట్ క్రీడా జట్ల ఎంపికలో పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన జి.హేమామాధురి, విజయనగరం జిల్లాకు చెందిన రెడ్డి మౌనిక, తూర్పుగోదావరి జిల్లా మండపేటకు చెందిన పీజేఎండీ రామారావు, వి.వినయ్‌కుమార్‌లకు టెన్నికాయిట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పైడి రామారావు, నూకాంబిక ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, 81వ వార్డు వైసీపీ ఇన్‌చార్జి పీలా రాంబాబులు ఒక్కొక్కరికి రూ.25వేలు చొప్పున అందజేశారు. అనంతరం జాతీయ బాలబాలికల టెన్నికాయిట్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులకు బుధవారం నుంచి ఫిబ్రవరి రెండో తేదీ వరకు శిక్షణ ఇస్తామని అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కేఎస్‌వీ సత్యనారాయణ తెలిపారు.

షర్మిల పర్యటనను విజయవంతం చేయండి

అనకాపల్లి టౌన్, జనవరి 23 : పట్టణంలో బుధవారం జరిగే పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పర్యటనను విజయవంతం చేయాలని ఆ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకమిటీ సభ్యుడు ఐఆర్ గంగాధర్ పిలుపునిచ్చారు. మంగళవారం గాంధీనగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బుధవారం మూడు గంటలకు రింగురోడ్డులోని ప్రైవేటు కన్వెన్షన్ హాల్‌లో సమావేశం జరుగుతుందని, సమావేశానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు దాసరి సంతోష్, కట్టమూరి నూకఅప్పారావు పాల్గొన్నారు.

'రోడ్డుతోపాటు డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలి'

అనకాపల్లి టౌన్, జనవరి 23 : స్థానిక సుంకరమెట్ట జంక్షన్ నుంచి జలగలమదుం జంక్షన్ వరకు వేస్తున్న రోడ్డు నిర్మాణంతోపాటు డ్రైనేజీల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమా జీవీఎంసీ కమిషనర్‌ను కోరారు. మంగళవారం సుంకరమెట్ట జంక్షన్ వద్ద వేస్తున్న తారురోడ్డు పనులను ఆమె పరిశీలించారు. రోడ్డుతో పాటు డ్రైనేజి సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని స్థానికుల కోరిక మేరకు కమిషనర్‌ను కోరామన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డీఈ వేణుగోపాల్, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ శ్యామ్, వైసీపీ 80వ వార్డు ఇన్‌చార్జి కొణతాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి : అదీప్‌రాజ్



కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పరవాడ, జనవరి 23 : గ్రామాలతోపాటు పట్టణ ప్రాంతాల్లో కూడా మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ తెలిపారు. లంకెలపాలెం, దేశపాత్రునిపాలెం శివారు శేషాద్రినగర్, సాయినగర్ కాలనీల్లో రూ.1.15 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమంతోపాటు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తుందన్నారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, నాయకులు కాసు అంజిరెడ్డి, అప్పికొండ మహలక్ష్మినాయుడు, పూర్ణానంద శర్మ, మచ్చ శివకుమార్, కరణం అప్పారావు, అధికారులు పాల్గొన్నారు.

పెదబోదిగల్లం హైస్కూల్‌లో యోగా శిక్షణ

నక్కపల్లి, జనవరి 23: మండలంలోని పెదబోదిగల్లం జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం ఉదయం నుంచి యోగా శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎం చోడిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ.. పిల్లలందరూ ఆరోగ్యంగా వుండాలని, జ్ఞాపకశక్తి పెరగడానికి యోగా దోహదపడుతుందన్నారు. వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రి యోగా టీచర్ రాంబాబు పిల్లలకు పలు ఆసనాల్లో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్‌వీఎస్ ఆచార్యులు, ఫల్గుణరావు, కుమారి పాల్గొన్నారు.

విద్యార్థులకు హోమియో మందులు పంపిణీ

ఎలమంచిలి, జనవరి 23 : చికెన్ ఫాక్స్ నివారణకు పేట బయ్యవరం పాఠశాల విద్యార్థులకు ఎలమంచిలి హోమియో వైద్యురాలు సౌభాగ్యలక్ష్మి మంగళవారం అందజేశారు. మండలంలోని పలు పాఠశాలల్లోని రెండు వేల మంది విద్యార్థులకు హోమియో మందు పంపిణీ చేసినట్టు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు బొడ్డేడ సత్యనారాయణ, రవీంద్ర, వీరభద్రరావు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై వ్యాసరచన పోటీలు

నక్కపల్లి, జనవరి 23: ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక హైస్కూల్‌లో మండల స్థాయిలో ఓటు హక్కు ప్రాధాన్యతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎంఈవో కె.నరేశ్ పర్యవేక్షణలో హైస్కూల్ హెచ్ఎం రాణీలలిత పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు ఎన్‌వీఎస్ ఆచార్యులు, టీవీ రమణ, సత్యవతి పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ సమావేశం

నక్కపల్లి,జనవరి 23: స్థానిక మండల పరిషత్‌లో మంగళవారం 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఏవో డి.సీతారామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఉపాధి పనులకు సంబంధించి చర్చించారు. మండలంలో గత ఏడాది 11,501 కుటుంబాలకు రూ.15కోట్ల మేర ఉపాధి లభించిందని అధికారులు తెలిపారు. ఈనెల 21 నుంచి ఫిబ్రవరి7వ తేదీ వరకూ అన్ని పంచాయతీల్లో సోషల్ ఆడిట్ జరుగుతుందన్నారు. సమావేశంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

'ఫొటోగ్రాఫర్లంతా ఐకమత్యంగా ఉండాలి'

అచ్యుతాపురం, జనవరి 23: ఫోటోగ్రాఫర్లంతా ఐకమత్యంగా ఉండాలని ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ధర్మిరెడ్డి చిరంజీవి అన్నారు. మంగళవారం ఇక్కడ జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముడి సరుకు ధరలు భారీగా పెరగడం వల్ల ఫొటో, వీడియో గ్రాఫర్ల మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు అలాగే ప్రతి ఫొటోగ్రాఫర్‌కి పది లక్షలు ప్రమాదబీమా చేశామన్నారు. ఈకార్యక్రమంలో డి. మహలక్ష్మినాయుడు, డి. అప్పలనాయుడు., పి.శ్రీరామ్, త్రినాథ్, కళ్యాణ్, డ్రీమ్స్‌రాజు, కె. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గంపల చినరాజుని పలువురు పరామర్శ

పాయకరావుపేట, జనవరి 23 : ఇటీవల అనారోగ్యానికి గురైన టీడీపీ దళిత నాయకుడు గంపల చినరాజుని మంగళవారం టీడీపీ నాయకులు పరామర్శించారు. టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను తదితరులు చినరాజు ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నాయకులు పల్లా విలియంకేరి, కశింకోట సత్తిబాబు, లెక్కల గోవిందు, పెదిరెడ్డి నాగ వెంకటరమణ పరామర్శించారు.

నర్సీపట్నం
నియోజకవర్గం

సచివాలయ వ్యవస్థతో అభివృద్ధి

» ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేశ్



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణేశ్

గొలుగొండ, జనవరి 23: గ్రామ సచివాలయ వ్యవస్థతో గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేశ్ అన్నారు. మంగళవారం గుండుపాలలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జలపు మణికుమారి, జడ్పీటీసీ సభ్యుడు ఎస్. వెంకటగిరిబాబు, వైసీపీ మండల అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, నాయకులు జాగు రామకృష్ణ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

కడ వరకు పోరాడి విజయం సాధించాం

» సీఐటీయూ జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు



అంగన్‌వాడీలను ఉద్దేశించి మాట్లాడుతున్న అడిగర్ల రాజు

నర్సీపట్నం, జనవరి 23 : అంగన్‌వాడీలు కడ వరకు పోరాటం చేసి అనుకున్నది సాధించామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు అన్నారు. మంగళవారం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ప్రభుత్వం ప్రధాన డిమాండ్లు పరిష్కారం కోసం హామీ ఇవ్వడంతో అంగన్‌వాడీలు సమ్మె విరమించిన సందర్భంగా విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 రోజులు సమ్మె చేసి విజయం సాధించారన్నారు. సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపిన రాజకీయ పార్టీలకు, మీడియాకి, ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో త్రిమూర్తులురెడ్డి, ఎల్ గౌరీ, ట్రెజరర్ సూర్యప్రభ, ఈరెల్లి చిరంజీవి పాల్గొన్నారు.

మల్లవరంలో జోరుగా ఇసుక తవ్వకాలు

మాకవరపాలెం, జనవరి 23: మండలంలో వరహానదిలో ఇసుక తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. వరహానదిలో మల్లవరం వద్ద వారం రోజులుగా గిడుతూరు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఇసుక తవ్వకాలు జరుపుతున్నా అధికారులు, పోలీసులు పట్టించుకోవడం లేదనే స్థానికులు విమర్శిస్తున్నారు. ట్రాక్టరు ఇసుక లోడు రూ.3వేల నుంచి రూ.4వేలు ధర పలకడంతో ఇసుక వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుందన్నారు. అయితే పగలు నదికి ఆనుకొని మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. రాత్రి సమయాల్లో నది నుంచి ఇసుకను బయటకు తరలించి నిల్వ చేస్తున్నారు. అనంతరం ఇసుక ధర అధికంగా ఉన్నప్పుడు ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. వరహానదిలో ఇసుక నిల్వలు ఎక్కువగా ఉండడంతో ఇక్కడ ఇసుక వ్యాపారం జోరుగా సాగుతున్నది. అయితే ప్రసుత్తం జగనన్న కాలనీ ఇళ్లకు ఇసుక సరఫరాను అధికారులు నిలిపివేశారు. దీంతో అనుకున్న ధరకు ఇసుక అమ్మకాలు జరపడంతో గృహ నిర్మాణదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పోలీసు, రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమ ఇసుక తవ్వకాలు నిలిపివేయించాలని స్థానికులు కోరుతున్నారు.



మల్లవరంలో ఇసుక తవ్వకాలు నిల్వ చేసిన దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న చింతకాయల పద్మావతి

వైసీపీని ఇంటికి సాగనంపాలి

» అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి

మాకవరపాలెం, జనవరి 23: వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి అన్నారు. మంగళవారం వజ్రగడలో బాబుష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ పత్రాలను ఆమె పంపిణీ చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆమెకు హారతులు పట్టారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ వైసీపీ రాక్షస పాలనకు చరమగీతం పాడాలన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. గ్రామాల్లో టీడీపీ మరింత బలోపేతానికి పార్టీ శ్రేణులు కష్టపడాలన్నారు. సర్పంచులకు తెలియకుండా వారి ఖాతాల నుంచి నిధులు మళ్లిస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఆర్‌వై పాత్రుడు, పీఎసీఎస్ మాజీ అధ్యక్షుడు అల్లు రామునాయుడు, టీడీపీ నాయకులు తమరాన అప్పలనాయుడు, గోవింద పాల్గొన్నారు.

నామినేషన్ల వరకు ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు

» ఆర్డీవో హెచ్‌వీ జయరాం

నర్సీపట్నం, జనవరి 23 : తుది ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులకు నామినేషన్లు ముందు వరకు అవకాశం ఉందని ఆర్డీవో హెచ్‌వీ జయరాం అన్నారు. మంగళవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించడం జరిగిందన్నారు. సోమవారం తుది ఓటరు జాబితా విడుదల చేశామని, నియోజకర్గంలో 2,08,873 ఓటర్లు ఉన్నారన్నారు. ఎలక్షన్ కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత నామినేషన్ల వరకు ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులకు అవకాశం ఉందన్నారు. జిల్లా స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలకు ఓటరు జాబితా అందజేశామన్నారు. స్థానికంగా బీఎల్‌వోల వద్ద ఓటరు జాబితా అందుబాటులో ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు ఓటరు జాబితా పరిశీలించి, ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ అన్నాజీరావు, కమిషనర్ రవిబాబు, వైసీపీ పట్టణ అధ్యక్షుడు ఏకా శివ, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ, బీజేజీ నాయకుడు అడిగర్ల సతీష్, బీఎస్‌బీ ఇన్‌చార్జ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో జయరాం

జగనన్న కాలనీలోని కొండగెడ్డకు రక్షణగోడ ఏర్పాటు చేయాలి

» గొలుగొండపేట లబ్ధిదారుల వేడుకోలు

నాతవరం. జనవరి 23 : మండలంలోని గొలుగొండపేట జగనన్న కాలనీలో కొండగెడ్డకు వెంటనే రక్షణగోడ ఏర్పాటు చేయాలని లబ్ధిదారులు కోరారు. కొండకు దగ్గరలో జగనన్న లేఅవుట్‌ను ఏర్పాటు చేశారు. అయితే ఈ లేఅవుట్‌కు ఒకవైపున కొండగెడ్డ ఉంది. ఈ గెడ్డ పక్కనే లబ్ధిదారులు కొంతమంది ఇళ్లు నిర్మించుకోగా మరికొందరు నిర్మాణాలు చేస్తున్నారు. ఈ కాలనీలో 103 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వగా.. ఇప్పటికే 70 మంది ఇళ్ల నిర్మాణం చేపట్టారు. కొండగెడ్డ పక్కన ఇళ్లు నిర్మిస్తున్నవారికి వర్షాకాలంలో గెడ్డ కోతకు గురైతే ఇళ్లకు ప్రమాదమని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. కాలనీలో మౌలిక సదుపాయాలను అధికారులు కల్పించకపోవడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని హౌసింగ్ ఏఈ పి.జోగారావు వద్ద ప్రస్తావించగా.. కొండగెడ్డకు రక్షణగోడ నిర్మాణానికి, రెండు కల్వర్టుల నిర్మాణానికి రూ.22 లక్షలతో ప్రతిపాదనలు పంపినట్టు చెప్పారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన వెంటనే పనులు చేపడతామన్నారు.



గొలుగొండపేట జగనన్న కాలనీలో కొండగెడ్డ ఇదే

రైల్వే జోన్‌పై రాజకీయం

... 3వ పేజీ తరువాయి

చెబుతున్నాయి. అంతేకాకుండా కొత్తగా ఆ భూముల్లో 20 ఎకరాల్లో నీటి వనరులు ఉన్నాయని చెబుతున్నారని కూడా ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. ఈ లేఖ అందిన తరువాత అక్కడికి వెళ్లి పరిశీలిస్తే ఆక్రమణదారులు అలాగే ఉన్నారని, నీటి వనరులు ప్రస్తుతానికి ఏమీ లేవని, వర్షాలు పడితే నీరు చేరే అవకాశం ఉందని పేర్కొన్నారు. 52 ఎకరాల్లో 20 ఎకరాలు నీటి వనరులైతే..32 ఎకరాలనే ఉపయోగించుకోవలసి ఉంటుందని, అవి కూడా ఆక్రమణలు తొలగించాకే ఇవ్వాల్సి ఉంటుందని అంటున్నారు. లేఖ రాస్తే భూములు అప్పగించినట్టు ఎలా అవుతుందని, వాటికి సంబంధించిన పత్రాలు ఇవ్వాలని, అటువంటిదేమీ ఇప్పటివరకు జరగలేదని రైల్వే అధికారి తెలిపారు.

ఎన్నికల ముందు శంకుస్థాపనకు బీజేపీ నేతల పట్టు

గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి, ఇప్పటివరకు అమలు చేయకపోవడంపై విమర్శలు వస్తున్నాయని, జోన్ ఏర్పాటుకు రూ.106 కోట్లు కేటాయించినా, పనులు ప్రారంభించకపోవడంపై సమాధానం చెప్పుకోలేకపోతున్నామని ఉత్తరాంధ్ర బీజేపీ నాయకులు ఢిల్లీలో మొర పెట్టుకుంటున్నారు. జోన్ కార్యాలయాల శంకుస్థాపనకు ఏదో ఒక తేదీ ప్రకటించాలని కేంద్ర నేతలను కోరుతున్నారు. అందుబాటులో ఉన్న భూముల్లోనే ఎక్కడో ఓ చోట శంకుస్థాపన చేస్తే కొంత వరకు ప్రజలకు సమాధానం చెప్పుకునే వెసులుబాటు ఉంటుందని చెబుతున్నట్టుగా సమాచారం.

కొణతాల మాటలకు కౌంటర్‌గా ఎంపీ సత్యవతి ప్రకటన

మాజీ ఎంపీ కొణతాల రామకృష్ణ జనసేన పార్టీలో చేరడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం అనకాపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో రైల్వేజోన్ హామీ నిలుపుకోలేదని విమర్శించారు. దీనికి కౌంటర్‌గా అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతి సోమవారం అక్కడ విలేకరుల సమావేశం నిర్వహించి, ఫిబ్రవరిలోనే రైల్వే జోన్‌కు శంకుస్థాపన జరుగుతుందని ప్రకటించారు. అది రాజకీయ విమర్శలను తిప్పికొట్టడానికి చేసిన ప్రకటనే తప్ప అందులో వాస్తవం లేదని, దానిపై ఇంతవరకు తమకు ఎటువంటి సమాచారం లేదని రైల్వే వర్గాలు స్పష్టంచేశాయి.

నోరు మెదపని విశాఖ నాయకులు

విశాఖపట్నంలో రైల్వే జోన్‌పై వైసీపీకి చెందిన నాయకులు గానీ, బీజేపీలో హడావుడి చేస్తున్న నాయకులు గానీ ఇప్పుడు ఏమీ మాట్లాడడం లేదు. వైసీపీ నాయకులైతే అది తమకు సంబంధించిన విషయం కాదన్నట్టుగానే వ్యవహరిస్తున్నారు. జోన్ పనుల ప్రారంభంపై ఇక్కడ ఏ నాయకుడికీ స్పష్టమైన సమాచారం లేకపోవడం గమనార్హం.

ప్రభుత్వం ఆమోదించిన డిమాండ్లకు తక్షణమే జీవోలు విడుదల చేయాలి

... 3వ పేజీ తరువాయి

చేయాలని అంగన్‌వాడీలు పలుమార్లు ఆందోళనలు చేసినా ప్రభుత్వం స్పందించ లేదన్నారు. రెండు నెలల క్రితం సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో అంగన్‌వాడీలు సమ్మె చేయాల్సి వచ్చిందని చెప్పారు. అయినప్పటికీ ప్రభుత్వం డిమాండ్లను నెరవేర్చకపోగా ఎస్మాను ప్రయోగించిందని, తరువాత షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసిందని అన్నారు.

చివరికి 'చలో విజయవాడ' కార్యక్రమానికి వెళుతున్న అంగన్‌వాడీలను చిత్రహింసలకు గురి చేసిందని ఆరోపించారు. అయినప్పటికీ అంగన్‌వాడీలు మొక్కవోని ధైర్యంతో సమ్మెను కొనసాగించి విజయం సాధించారన్నారు. చర్చల్లో భాగంగా ప్రభుత్వం ఆమోదించిన డిమాండ్లకు సంబంధించి తక్షణమే జీవోలు విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం జాప్యం చేస్తే మళ్లీ ఉద్యమించడానికి సిద్ధం కావాలని అంగన్‌వాడీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.శంకరరావు, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కె.గోవిందరావు, ప్రాజెక్టు లీడర్ సత్యవేణి, తదితరులు పాల్గొన్నారు.

చోడవరం
నియోజకవర్గం

జుత్తాడలో రూ.10 లక్షలతో కల్యాణ మండపం: ఎమ్మెల్యే ధర్మశ్రీ

చోడవరం, జనవరి 23: మండలంలోని జుత్తాడ గ్రామంలో కల్యాణ మండపం నిర్మాణానికి ఎంపీ అయోధ్య రామిరెడ్డి నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయించినట్టు ప్రభుత్వ విప్ ధర్మశ్రీ తెలిపారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు జుత్తాడలో కల్యాణ మండపం నిర్మాణానికి ఈ నిధులు మంజూరు చేయించామని ఆయన చెప్పారు.

పారిశుధ్యం, తాగునీటి సమస్యలపై దృష్టిసారించండి

రోలుగుంట, జనవరి 23: పంచాయతీల్లో పారిశుధ్యం, తాగునీటి సమస్యలపై దృష్టిసారించాలని ఎంపీడీవో విజయ్ కుమార్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో వార్డు సభ్యులు, వెలుగు వీవోఏలకు పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై మంగళవారం శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలకు మంజూరైన నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ శాఖల ద్వారా అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన అంశాలను ప్రణాళికలో పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నూకరాజు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

రోలుగుంట, జనవరి 23: ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే పదో తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలకు ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో జాన్‌ప్రసాద్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్థానిక రోలుగుంట జడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కేంద్రంలో సమర్పించాలని సూచించారు. ఓపెన్ టెన్త్‌లో చేరేందుకు 14 ఏళ్లు, ఓపెన్ ఇంటర్‌లో చేరేందుకు 15 ఏళ్లు వయస్సు కలిగి ఉండాలని ఆయన చెప్పారు.

అంబేరుపురంలో బీసీ సదస్సు రేపు

చోడవరం, జనవరి 23: మండలంలోని అంబేరుపురంలో గురువారం బీసీ సదస్సు నిర్వహిస్తున్నట్టు జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు తెలిపారు. ఈ సదస్సులో బీసీల సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి చేపట్టే పోరాటాల ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. బీసీ సోదరులంతా సదస్సుకు హాజరుకావాలని ఆయన కోరారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

బుచ్చెయ్యపేట, జనవరి 23: బీఎన్ రోడ్డులో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేశామని బుచ్చెయ్యపేట ఎస్ఐ డి.ఈశ్వరరావు తెలిపారు. మంగళవారం బీఎన్ రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని స్టేషన్‌కు తరలించినట్టు చెప్పారు.

450 మందికి వైద్య సేవలు

బుచ్చెయ్యపేట, జనవరి 23: మండల కేంద్రంలో మంగళవారం 450 మందికి వైద్య సేవలు అందించారు. అన్ని రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. అలాగే ఆరోగ్యశ్రీ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సువర్ణరాజు, బుచ్చెయ్యపేట వైద్యాధికారి సాయి వెంకటకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు, సర్పంచ్ గోపిశెట్టి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ డి.ముసలినాయుడు పాల్గొన్నారు.

టీడీపీతోనే బీసీలకు మంచి గుర్తింపు

» పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు మూర్తియాదవ్

చోడవరం, జనవరి 23: తెలుగుదేశం ఆవిర్భావం నుంచి బీసీలకు రాజకీయంగా గుర్తింపు లభించిందని పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు మూర్తియాదవ్ తెలిపారు. పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో మంగళవారం నిర్వహించిన టీడీపీ జయహో బీసీ సదస్సులో ఆయన మాట్లాడారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన పార్టీలన్నీ బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే పరిగణించాయన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలకు అన్ని విధాలుగా గుర్తింపు ఇచ్చిందన్నారు. అందువల్లే టీడీపీ అంటే బీసీ పార్టీగా ప్రజల్లో గుర్తింపు సాధించుకుందన్నారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల తాతయ్యబాబు మాట్లాడుతూ ఎన్నికలు వచ్చేసరికి అధికార వైసీపీకి బీసీలపై ఎక్కడ లేని ప్రేమ పుట్టుకు వచ్చేస్తున్నదన్నారు. బీసీలకు గుర్తింపు గౌరవం టీడీపీలోనే సాధ్యమన్నారు. బీసీల ఓట్ల కోసం వైసీపీ తలకిందులుగా తపస్సు చేసినా, టీడీపీ నుంచి దూరం చేయడం అసంభవమన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీ విజయానికి పని చేయాలన్నారు. ఈ సదస్సులో తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మజ్జి గౌరీశంకర్, నాయకులు గూనూరు పెద అచ్చిబాబు, దేవరపల్లి వెంకట అప్పారావు, బొడ్డేడ గంగాధర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మూర్తియాదవ్

ఘనంగా లోకేశ్ జన్మదిన వేడుకలు

» గ్రామాల్లో టీడీపీ శ్రేణుల సేవా కార్యక్రమాలు

బుచ్చెయ్యపేట, జనవరి 23: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వడ్డాదిలో పార్టీ చోడవరం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల తాతయ్యబాబు కేక్ కట్ చేశారు. భవిష్యత్తులో లోకేశ్ ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఈ సందర్భంగా తాతయ్యబాబు ఆకాంక్షించారు. అనంతరం పేదలకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గోకివాడ కోటేశ్వరరావు, నాయకులు సూరిబాబు, తలారి శంకరావు, దొండా నరేశ్ పాల్గొన్నారు.

వాలాబులో...

దేవరాపల్లి: మండలంలోని వాలాబు పంచాయతీలో టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పార్టీ మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీజీ కుమార్ కేకు కట్ చేశారు. రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని, ప్రజలంతా పార్టీ విజయానికి కృషి చేసి చంద్రబాబును సీఎం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు, పోడెల వెంకటలక్ష్మి, పోతల పాత్రునాయుడు, నానాజీ, రామారావు, జూరెడ్డిరాము తదితరులు పాల్గొన్నారు.



బుచ్చెయ్యపేట: వడ్డాదిలో లోకేశ్ జన్మదిన కేక్‌ను తినిపిస్తున్న తాతయ్యబాబు



కె.కోటపాడు ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు పంపిణీ చేస్తున్న పీవీజీ.కుమార్

కె.కోటపాడులో రోగులకు రొట్టెల పంపిణీ

కె.కోటపాడు: నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా పార్టీ శ్రేణులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మండల కేంద్రంలోని 30 పడకల ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీజీ.కుమార్, నాయకులు పైలా ప్రసాదరావు, రొంగలి మహేశ్, నరసింహమూర్తి, చింతా సాంబమూర్తి, పైలా గోపి, అప్పలరాజు పాల్గొన్నారు.

చీడికాడలో...

చీడికాడ: మండల కేంద్రంలో నారా లోకేశ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దండిసురవరం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోతల చిన్నంనాయుడు, బొబ్బాది తాతారావు, పైల ముత్యాలనాయుడు, దారపు పెద్దినాయుడు, వేపాడ నాగేశ్వరరావు, కొల్లి పైడంనాయుడు, గౌరీపట్నపు నానాజీ, గణేష్, కోన అప్పారావు పాల్గొన్నారు.

చంద్రబోస్‌కు ఘన నివాళులు

చోడవరం, జనవరి 23: మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతాజీ పోరాట పటిమను గ్రంథాలయ అధికారిణి జి.తిరుమలకుమారి వివరించారు. అలాగే నేతాజీ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

బుచ్చెయ్యపేట: వడ్డాది అక్షర పాఠశాలలో మంగళవారం నేతాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ వరప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లా క్రీడాకారులకు పతకాలు

చోడవరం, జనవరి 23: నంద్యాలలో ఈ నెల 21, 22 తేదీలలో నిర్వహించిన 37వ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో ఉమ్మడి జిల్లాకు చెందిన 18 మంది క్రీడాకారులు పతకాలు సాధించారు. తైక్వాండోలోని పూమ్‌సే, క్యోరుగి విభాగాల్లో 23 మంది క్రీడాకారులు పాల్గొనగా, 18 మంది పతకాలు సాధించారు. వీరంతా ఫిబ్రవరి 2 నుంచి 4వ తేదీ వరకు ఛత్తీస్‌గఢ్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్టు తైక్వాండో అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లం మురళీకృష్ణ తెలిపారు. పతకాలు సాధించిన క్రీడాకారులను అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు హర్షవర్ధన్ ప్రసాద్, కార్యదర్శి చంద్రమౌళి అభినందించారు.



విజేతలను అభినందిస్తున్న తైక్వాండో అసోసియేషన్ ప్రతినిధులు

మాడుగుల
నియోజకవర్గం

ఘనంగా మోదకొండమ్మ ఘటాల పండగ



అమ్మవారి ఘటాలతో అమ్మవారి ఆలయానికి వెళ్తున్న భక్తులు

మాడుగుల, జనవరి 23: మండల కేంద్రంలో మంగళవారం మోదకొండమ్మ ఘటాల పండగ ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన పలువురు భక్తులు ఇళ్ల వద్ద అమ్మవారి ఘటాలను పూజించి ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ వెనుకభాగంలో వంటావార్పు చేసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చైర్మన్ అప్పలరాజు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

పారా వలంటీర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

మాడుగుల/మాడుగుల రూరల్, జనవరి 23: పారా వలంటీర్ల నియామకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల న్యాయ సేవాధికార సంఘం అధ్యక్షులు, మాడుగుల జూనియర్ సివిల్ జడ్జి జి.స్వర్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత పొంది, సమాజానికి సేవ చేయాలనే ఆసక్తి వున్న యువత పారా వలంటీర్లుగా పని చేసేందుకు దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. పారా వలంటీర్‌గా ఎంపిక చేసిన వారికి ఎటువంటి పారితోషికం ఉండదని, న్యాయ సేవలపై శిక్షణ ఇచ్చి ఏడాది కాలం ప్రజలకు న్యాయ సేవ అందించేందుకు అవకాశం కల్పిస్తారని చెప్పారు. ఆసక్తి గల యువత ఈ నెల 31వ తేదీలోగా విద్యార్హత, ఆధార్ కార్డు నకళ్లు, ఒక పాస్‌పోర్టు సైజ్ ఫొటోతో న్యాయ సేవాధికార సంఘం కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని సూచించారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

దేవరాపల్లి, జనవరి 23: మండల కేంద్రంలో మంగళవారం ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. అలాగే ఈ కార్డుల వినియోగంపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కృష్ణమూర్తి, స్థానిక నేత బండారు దేమున్నాయుడు పాల్గొన్నారు.

నేడు పెదనందిపల్లి తీర్థం

దేవరాపల్లి, జనవరి 23: మండలంలోని పెదనందిపల్లిలో బుధవారం సత్యనారాయణమూర్తి తీర్థం జరగనున్నది. ఇందుకోసం చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా నలు మూలలల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీ ప్రతినిధులు తగిన చర్యలు చేపడుతున్నారు.

ఘనంగా నేతాజీ జయంతి

కృష్ణాదేవిపేట, జనవరి 23 : బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశానికి ఆదర్శమని చోద్యం హెచ్ఎం జి.రత్నాజీ అన్నారు. మంగళవారం సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీహెచ్.రమణ, కుందూరు నూకరాజు, సత్యనారాయణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.